యాడికిలో ఆశా డే కార్యక్రమం

యాడికి, జనవరి 6 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి. ఓబుల్ ఆదేశాల మేరకు మంగళవారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యాడికి మెడికల్ ఆఫీసర్ డా. సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆశా డే కార్యక్రమానికి హాజరైన సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం నుంచి గ్రామాల్లో రక్తపు నమూనాల సేకరణను ఒకటి నుంచి ప్రారంభించాలని సూచించారు. గ్రామ ప్రజలకు వెక్టర్ కంట్రోల్, పరిశుభ్రత (హైజిన్) చర్యలపై విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే ప్రతి గ్రామంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా, పీహెచ్ఎన్ శోభకుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ ర.రో. భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం..

రాయదుర్గం, జనవరి 6 (అనంత ప్రభ)

మంగళవారం జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై విశ్వనాథ రెడ్డి గారిచే రాయదుర్గం ప్రభుత్వఆసుపత్రి ఎదురుగ ముఖ్యంగా అంబులెన్సు మరియు ఆటో డ్రైవర్లు మరియు ఇతర చిన్న రవాణావాహనాల డ్రైవర్లతో అవగాహనా సదస్సు నిర్వహించారు దాదాపుగా 50 మంది వాహన యజమానులు మరియు డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఎ× మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం వలన జరిగే ప్రమాదాల వివరాలు, ప్రమాదాలు జరుగుతున్న విధానాలు, మద్యం సేవించి ప్రమాదాలు చేయటం వలన పడే జైలు శిక్షల గురించి క్షన్నంగా తెలియజేసారు.

వాహనము యొక్క డ్రైవింగ్ లైసెన్సు , ఇన్సూరెన్సు , పేర్మిటు,ఫిట్నెస్ సర్టిఫిట్ వంటి డాక్యూమెంట్ల అవసరాన్ని వారికీ అర్థమయ్యే విధంగా తెలియజేసారు. అదే విధంగా ఈ మధ్య జరిగిన కొన్ని అంబులెన్సు వాహనాల ప్రమాదాలు , డ్రైవర్లు తీసుకొనవలసిన జాగ్రత్తలు , వాహనాల కండిషను , ఇతర వాహనాల అంబులెన్సు వాహనాలకు ఉన్న తేడాలను తెలియజేశారు

ఈనెల 8న అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

అనంతపురం, జనవరి 6 (అనంత ప్రభ)

అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 8న జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన కమిటీ సభ్యులు కలిశారు. చైర్మన్ బల్లా పల్లవి, వైస్ ఛైర్మన్ అర్షదుల్లాతో పాటు, మార్కెట్ ఉన్నతాధికారి రాఘవేంద్ర, ఇతర కమిటీ సభ్యులు ఆయన్ని ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ముందస్తుగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు సూచించారు. రైతులకు మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు వారికి సూచించారు

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ల తో పరిశీలన

పుట్టపర్తి, జనవరి 6 (అనంత ప్రభ)

జిల్లావ్యాప్తంగా పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మంగళవారం డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై , స్థానిక పోలీసు సిబ్బంది, మరియు సాంకేతిక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

ముస్లింలు రాజకీయ నాయకత్వం వైపు అడుగులు వేయాలి రాయదుర్గం మైనారిటీ సెల్ నాయకులు బి ఎమ్ నాదే ఆలి (నాదల్)

రాయదుర్గం, జనవరి 6 (అనంత ప్రభ)

రాయదుర్గం మైనారిటీ నాయకులు బి ఎం నాదల్ రాయదుర్గంలో ప్రత్యేకంగా విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలు నాయకత్వం వైపు అడుగులు వేయాలని తద్వారా ముస్లింలకు రావాల్సిన హక్కులను సాధించగలిగే స్తోమత అర్హత, దమాషా ప్రకారం చట్టసభల్లో వెళ్లడానికి దారులు ఏర్పడుతాయని ఆయన పేర్కొన్నారు. మరి ముఖ్యంగా సచ్చార్, శ్రీకృష్ణ, రంగనాథ్ మిశ్రా కమిటీలు వెలువరించిన సూచనలు తీసుకుని ముస్లిం సమాజం ముందుకు అడుగు వేయాలని తద్వారా చదువు పరంగా, రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ముస్లిం సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. దేశంలో అణగారిన వర్గాల కంటే కూడా ముస్లిం సమాజం వెనుకబడి ఉందని మరి ముఖ్యంగా చదువు పరంగా ముస్లిం యువత వెనకబడి ఉన్నారని ఆయన తెలియజేశారు. ముస్లింలలో నాయకత్వ లోపం చదువుపరంగా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ప్రతి ముస్లిం చదువుకుంటే మిగతా రాజకీయ ఆర్థిక లక్షల పైచిలుకు నాలుగు జిల్లాలు 32 నియోజకవర్గాల్లో ముస్లింల ప్రబల్యం ఎక్కువగా ఉందని ఆయన తెలియజేశారు. మరి ముఖ్యంగా కొన్ని కట్టుబాట్ల వల్ల ముస్లిం సమాజం వెనుకబడిందని ఇప్పుడు ఇప్పుడే ఆకట్టుబాట్లు నుంచి బయటకి వచ్చి నాయకత్వం పై అడుగులు పడుతున్నాయని ఆయన అన్నారు. ఇస్లాం మతానికి సంబంధించి ఎవరైనా చులకనగా మాట్లాడితే హేళన చేస్తే గళం విప్పే ముస్లింలు హక్కుల విషయానికి దగ్గర వస్తే నోళ్లు మూసుకోబోతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ముస్లింలలో మహిళలు నెట్టుకు రావడం చాలా కష్టమని ఎప్పుడైతే ముస్లిం మహిళలు చదువు పరంగా, వ్యాపార పరంగా,రాజకీయంగా రాణిస్తారు ఆనాడే ముస్లిం సమాజం సగం అభివృద్ధి చెందినట్లు అని ముస్లిం సమాజం ఐక్యత మత్యంతో ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని బి ఎం నాదల్ విలేకరులతో తెలిపారు.

ఆలయ భూములపై దేవాదాయ శాఖ క్షేత్రస్థాయి పరిశీలన

యాడికి, జనవరి 6(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మ చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన ఇనాము భూములపై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జి మల్లికార్జున ప్రసాద్, ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, ఆలయ ఈవో సుబ్రమణ్యం యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి వారి రెవెన్యూ సిబ్బంది సహకారంతో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేపట్టారు. ఆలయ ఆస్తుల పరిరక్షణ లక్ష్యంగా ఈ పరిశీలన నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఆలయానికి చెందిన భూములు గతంలో స్వామివారి సేవలో ఉన్న వ్యక్తుల అనుభవంలో ఉన్నాయా, ప్రస్తుతం వాటి వినియోగ పరిస్థితి ఏమిటి, అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. సంబంధిత రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్ర-స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ భూములపై ఎలాంటి ఆక్రమణలు లేదా అనధికార వినియోగం ఉన్నట్లు గుర్తిస్తే, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఆలయ ఆస్తులు ఆలయ అభివృద్ధికి వినియోగంలో ఉండేలా అన్ని చర్యలు చేపడతామని, దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

వెంగళమ్మ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఆషాడే సమావేశం

పుట్టపర్తి, జనవరి 6 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఆషాడే సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని మొదటి మొదట జన్మదినోత్సవం వరకు పిల్లలందరికీ అవసం-మైన అన్ని వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇవ్వవలసిందిగా సూచించారు. అసంక్రమిత మరియు సంక్రమిత వ్యాధుల సర్వే సక్రమంగా నిర్వహించి ఆన్లైన్లో పొందుపర్చవలసినదిగా

సిబ్బందికి సూచించారు.

జాతీయ క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమం లో క్షయ వ్యాధి లక్షణాలతో ఉన్న వ్యక్తులను గుర్తించి అటువంటి వారికి కల్లెపరీక్ష జయించవలసిందిగా సూచించారు

క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి అవసరమైన చికిత్సలు అందించినచో వ్యాధి వ్యాప్తిని అరికట్టడమే కాకుండా రోగగ్రస్తుణ్ణి మరియు కుటుంబ సభ్యులను కాపాడవచ్చని అని తెలియజేశారు

కుష్ఠు వ్యాధి సర్వే సక్రమంగ నిర్వహించవలసిందిగా సూచించారు.

పల్స్ పోలియో కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించినందుకు వైద్యాధికారి పర్యవేక్షకులు ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలను అభినందించారు

ధన్యవాదములు.

"బండారు లీలావతి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండుశ్రీనివాసులు

శింగనమల, జనవరి 6 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే "బండారు శ్రావణి"శ్రీ, అలాగే రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకురాలు"బండారు లీలావతి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండుశ్రీనివాసులు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టీయన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, శింగనమల ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి బండి పరశురామ్, శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి,దళిత సంఘాల నాయకులు చిన్నఅంజినేయులు, చలమయ్య,ఎక్స ఎంపీటీసీ చంద్రాయుడు, ఎక్స ఎంపీటీసీ మల్లికార్జున,గుమ్మేపల్లి రంగస్వామి,మాజీ డీలర్ తండా శ్రీనివాసులు,తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్, యూనిట్ ఇంచార్జ్ దండు ప్రకాష్,కల్లూమ్మడి శశిధర్ నాయుడు, గురుగుంట్ల నారాయణ స్వామి, శివపురం ఎర్రిస్వామి,ఐటీడీపి ముని, డీలర్ మసూద్ వలి, నవీన్,సుధాకర్,గురుగుంట్ల శివ, కళ్లుమడి మల్లేష్, సునీల్, రాజు, దండు రాందాస్,వెంకటనారాయణ, రాజప్ప, శివయ్య, పట్రా వెంకటరమణ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

8 నుంచి 'అనంత'లో మిల్లెట్ మేళా

అనంతపురం, జనవరి 6 (అనంత ప్రభ)

అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు అనంతపురంలోని పోలీస్ కాంప్లెక్స్‌లోని ఫంక్షన్ హాల్ వేదికగా 'మిల్లెట్ మేళా' ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్‌జీఓ, ఎఫ్‌పీఓ ప్రతినిధులు సంయుక్తంగా వెల్లడించారు. సోమవారం స్థానిక ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక తరపున ఆ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవీ మల్లారెడ్డి మాట్లాడారు. ఉమ్మడి జిల్లా పరిధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, రైతుల సంక్షమం కోసం పనిచేస్తున్న ఎన్‌జీఓలు, ఎఫ్‌పీఓలు మొత్తం 18 సంస్థలు సంయుక్తంగా మిల్లెట్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 'ప్రకృతి వ్యవసాయం, ఆహారోత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, వినియోగం' అనే అంశాలను ప్రధానంగా తీసుకుని 20 వరకు ఆహారోత్పత్తుల ప్రదర్శన శాలలు, అమ్మకాలు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే ఈ ఏడాది 'అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరం', అంతర్జాతీయ ఉమ్మడి వనరులు, పశువులు, జీవాల పెంపకం సంవత్సరం'గా ఐక్యరాజ్యసమితి గుర్తించిన నేపథ్యంలో 'మిల్లెట్ మేళా'లోనూ వాటికి ప్రాధాన్యతనిస్తూ రోజుకో అంశంపై చర్చలు, సమాలోచనలు, భవిష్యత్ కార్యాచరణ అంశాల గురించి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. రైతులు, మహిళలు, అలాగే నగర వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఎఫ్ఈఎస్ వ్యవస్థాపకులు భక్తర్‌వలి, ఏఎఫ్ఈసీ చీఫ్ ఆపరేషన్స్ జె.మురళీకృష్ణ, రిడ్స్ పీడీ వి.కిష్టప్ప, రెడ్స్ ఫౌండర్ భానుజాతో పాటు సీసీడీ, వాసన్, టింబక్టు, ఏపీ మాస్, సీఎస్ఏ, జనజాగృతి, యాపిల్, పాస్, కార్డు, గ్రామ్‌వికాస్, అనంత నాచురల్స్, తిరుమల ఆర్గానిక్స్, డిజిటల్ గ్రీన్ తదితర ఎన్‌జీఓ, ఎఫ్‌పీఓ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ

ఆత్మకూరు, జనవరి 6 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామం నందు మంగళవారం రోజున మీ భూమి మీ హక్కు పేరుతో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మ నాయక్, రీ సర్వే డిటి నాగమణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి , వీఆర్వోలు నాగేంద్ర, వసంత కుమార్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, పి.యాలేరు వ్యవసా-య సహకార సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, బండి పరశురాం, సొసైటీ డైరెక్టర్ బొమ్మయ్య , నాయకులు లింగమయ్య, రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని రైతులకు పంపిణీ చేయడం జరిగింది

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కూడేరు, జనవరి 6 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు మంగళవారం రోజున కూడేరు మండలం విద్యాశాఖ అధికారి ఎంఈఓ-1 మహమ్మద్ గౌస్, ఎంఈఓ- 2 సాయి కృష్ణ,జల్లిపల్లి హెడ్మాస్టర్ కవిత, ఏపీటీఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇందులో భాగంగానే కూడేరు మండలం ఏపీ టి ఎఫ్ కార్యకర్తలందరూ పాల్గొనడమైనది

రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ

కూడేరు, జనవరి 6 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో వెలిసిన ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం రోజున ఆలయ కమిటీ విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారికి ఉదయం పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు మరియు ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ తెలియజేశారు

మండలపరిషత్ కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం

శింగనమల, జనవరి 6 (అనంత ప్రభ)

ఉపాధి హామి పనులు కూలీలు నాణ్యమైన పనులు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరుగుతాయని డ్యామా పిడి సలీంభాషా పెర్కొన్నారు. శింగనమల మండలంలో 2024-2025 జరిగిన ఉపాధి హెూమి పనులు రూ. 14.65 లక్షలు పనులపై నెల నుంచి సామాజిక బృందం చేసిన తనిఖీలపై మం గళవారం మండలపరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈకార్యక్రమానికి పిడి సలీంభాషా. అడిషినల్పిడి సుదాకర్రెడ్డి జిల్లా ఉపాది హామి విజిలెన్స్ అధికారి జిల్లా శ్రీనివాసులు హాజయ్యారు. మండలంలో 2024-2025 ఏడాదిలో రూ. 14165 లక్షలు 1055 పనులలో జరగగా వీటిలో సిసి రోడ్డు, గోకులం పెడ్డు సంబంధింత పనులు రూ. 3.50 లక్ష లు

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో.భాస్కర్,ఎస్ఆర్పి నీలాకరశ్వర, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షమ డైరెక్టర్ ఆదినారాయణ, ఏపీఓలు భాగ్యలక్ష్మ శ్రీదేవి, ఈసి దామోదర్, డిఆర్పిలు, టెక్నికల్ అసిస్టెంట్, పీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు..